
వనపర్తి నియోజకవర్గంలో
పలు అభివృద్ధి కార్యక్రమాల
శంకుస్థాపనల, మహోత్సవాలకు
విచ్చేయుచున్న
వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
స్వాగతం
సుస్వాగతం
బహిరంగ సభ
తేది : 02-03-2025
ఆదివారం
సభాస్థలం :
పాలిటెక్నిక్ గ్రౌండ్,వనపర్తి.
తిరుమల మహేష్
కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు
కాంగ్రెస్ పార్టీ - వనపర్తి నియోజకవర్గం

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 2, మార్చి 2025 పేజీలు: 04


2 లో..

ఆ ఎనిమిది మంది జాడ కోసం


# కొనసాగుతోన్న అన్వేషణ

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- రెస్క్యూ టీమ్స్, యంత్రాల సహాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి

# ఇసుకేది?

## ఇంటి నిర్మాణం కోసం అన్ని అనుమతులు తీసుకున్నా.. ఇసుక సరఫరా లేక సామాన్యుల ఇబ్బందులు..

- దరఖాస్తు చేసి వారాలు గడుస్తున్నా పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది
- పర్మిషన్లు కోసం వెళ్తే పొంతన లేని సమాధానాలతో రెవెన్యూ అధికారుల కాలయాపన?
- కాంట్రాక్టర్లకు పర్మిషన్లు.. సామాన్య, పేదలకు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటి..?
- ఇసుక పర్మిషన్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి అధికారులు సహకరించాలని సామాన్య ప్రజల వేడుకోలు


ఇసుక లేక పనులు నిలిచిపోయిన దృశ్యం

2వ పేజీలో..



ముఖ్యమంత్రి సభ

# ఏర్పాట్లు పరిశీలన

- జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 1:

నేడు వనపర్తికి సీఎం రేవంత్ రెడ్డి రానుండడంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ఏర్పాట్లను జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ శనివారం పరిశీలించారు. ఎస్పీ రావుల గిరిధర్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన బందోబస్తు ప్రక్రియను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. హెలిప్యాడ్ నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసే స్థలాలకు వెళ్లే దారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పబ్లిక్ మీటింగ్‌కు వచ్చే వారికి పార్కింగ్ సమస్యలు మిగతా 2లో..

# వరంగల్ జిల్లా ప్రజల కోరిక నెరవేరింది

- మామునూరు విమానాశ్రయంకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- సీఎంకి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కృతజ్ఞతలు



పెద్దవంగర, (నేటి పోకస్ న్యూస్ ప్రతినిధి/సైదులు)-మార్చి 01:

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరిక అయిన మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం హర్షణీయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మామునూరుకు విమాన ఆశ్రయం ఏర్పాటుకు అనుమతి రావడం సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు కోసం కృషి చేసిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర పౌర విమానయాన శాఖ అనుమతి ఇచ్చిందని, శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ. పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదన్న నిబంధనను ఉపసంహరించి, ఈ ప్రాజెక్టుకు మార్గం సుగమం చేసిందన్నారు. ఈ విమానాశ్రయం నిర్మాణం పూర్తయితే, వరంగల్ జిల్లా అభివృద్ధికి మరింత ఊతం కానుంది అన్నారు.. ప్రాంతీయ కనెక్టివిటీ పెరుగడంతో పాటు పరిశ్రమల స్థాపనకు కూడా ఇది సహకరించనుంది ఈ సందర్భంగా మరోమారు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం సభ ఏర్పాట్ల పరిశీలన

(మొదటిపేజీ తరువాయి..)

లేకుండా ఎక్కడికక్కడ పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన సదుపాయాలు కల్పించాలని కోరారు. ఆర్టీసీ బస్సు డిపోలో పార్కింగ్ సదుపాయం కల్పించామని మరికొందరికి నిర్దేశించిన స్థలాల్లో పార్కింగ్ ప్లేస్ లు ఏర్పాటు చేసినట్లు ఎస్పి రావుల గిరిధర్ తెలిపారు. అత్యవసర సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగితే వెంటనే ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. వారి వెంట వనపర్తి సీఐ కృష్ణ సిబ్బంది ఉన్నారు.

## ఆ ఎనిమిది మంది జాడ కోసం

# కొనసాగుతోన్న అన్వేషణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మార్చి 1:**

నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట,ఎల్ఎల్బీసీ సొరంగంలో శిథిలాల తొలగింపు, డీ వాటరింగ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, ఓ వైపు రెస్క్యూ టీం మరోవైపు యంత్రాలతో ఈ పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సీఎస్ శాంతికుమారి ఎస్ఎల్బీసీ టెన్నెల్ లో జరుగుతున్న సహాయక చర్యలపై శనివారం సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలు, శిథిలాల తొలగింపు, డీవాటరింగ్ పనుల పురోగతిపై రెస్క్యూ టీం, ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జేపీ క్యాంప్ కార్యాలయం వద్ద మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. మొత్తం 8 మంది గల్లంతు కాగా జీపీఆర్ ద్వారా ఇప్పటికే ఆ నలుగురి జాడ కనుగొన్నారని, ఆ ప్రాంతంలో తవ్వకాలు కొనసాగుతున్నాయని, రేపటి సాయంత్రంలోగా అక్కడ సహాయక చర్యలు పూర్తయ్యే అవకాశం ఉందని అన్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ కింద మరో నలుగురి ఆనవాళ్లు కన్పించినట్లు తెలుస్తోందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగంగా 200 కిలోమీటర్ల మేర సొరంగాలు తవ్వామని చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు తమ పదేండ్ల పాలనలో ఎస్ఎల్బీసీ సొరంగాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. అప్పుడే పూర్తి చేసి ఉంటే ఈ ఘటన జరిగేది కాదోమోనని తెలిపారు. సొరంగంలో చాల క్లిష్టమైన పరిస్థితులు ఉన్నాయని, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నట్లు సహాయక చర్యల్లో నిర్లక్ష్యం ఏమి లేదని, ఎస్ఎల్బీసీపై నిస్సిగ్గుగా రాజకీయ విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇసుకేది?

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 01:**

డివిజన్ పరిధిలోనే మండలంలోని గ్రామాలలో ఇంటి నిర్మాణాలు చేసుకునే పేద మధ్య తరగతి కుటుంబాల ప్రజలు పరిమిషన్లు తీసుకుని నెలలు గడుస్తున్నప్పటికీ ఇసుక రవాణా లేక నిర్మాణాలు చేసుకునే పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని... మున్సిపాలిటీ నుండి ఇంటి నిర్మాణం కోసం అనుమతులు తీసుకున్న పత్రాలతో తహసిల్దార్ కార్యాలయంలో ఇసుక పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకుని వారాలు గడుస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పర్మిషన్ లు ఇవ్వకుండా పొంతన లేని సమాధానాలతో కాలయాపన చేస్తున్నారని ఇంటి నిర్మాణాల కోసం పర్మిషన్లు తీసుకుని ఇసుక పర్మిషన్లు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు అపార్ట్మెంట్లు నిర్మించుకునే బిల్డర్లు గోదారి ఇసుక అంటూ స్థానికంగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని కట్టడి చేయడంలో అధికారులు చేస్తున్న శ్రమ ఎనలేనిదని.. అక్రమంగా రవాణా చేసే వారిని కట్టడి చేయడంతోపాటు సామాన్య పేద మధ్యతరగతి ప్రజలు నిర్మించుకునే వీళ్లకు కూడా ఇసుక పర్మిషన్ ఇచ్చే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.





### ఇసుక పరిమిషన్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భవన నిర్మాణ కార్మికులు

ఇసుక పరిమిషన్లు లేక భవన నిర్మాణ కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మర్క సాంబయ్య అన్నారు. ఇసుక కట్టడి చేయడంలో రెవెన్యూ అధికారులు పోలీసు అధికారుల సేవలు ఎనలేని వని వాటితోపాటు ఇంటి నిర్మాణం కోసం మునిసిపాలిటీ నుండి గ్రామపంచాయతీ నుండి అనుమతులు తీసుకుని ఇసుక కోసం రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి పర్మిషన్ ఇస్తే భవన నిర్మాణ కార్మికులకు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉంటుందని అన్నారు.

### ఇంటి నిర్మాణ అనుమతులు ఉన్నవారికి ఉన్నతాధికారుల సూచన మేరకు పరిమిషన్లు

ఉన్నతాధికారుల సూచనల మేరకు మునిసిపాలిటీ గ్రామపంచాయతీ నుండి ఇంటి నిర్మాణం కోసం అనుమతులు తీసుకున్న వారికి ఇసుక పరిమిషన్లను ఉన్నతాధికారుల సూచనల మేరకు అందజేస్తామని తొర్రూర్ తహసిల్దార్ జీ.శ్రీనివాస్ తెలిపారు. ఇసుక పరిమిషన్లు ఎందుకు ఇవ్వడం లేదని తహసిల్దార్ ను నేటి ఫోకస్ న్యూస్ దినపత్రిక ప్రతినిధి వివరణ కోరగా కొంతమంది ఇసుక పరిమిషన్ కావాలని దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అనుమతుల నిమిత్తం ఆర్డీవోకు పంపించడం జరిగిందని వారి నుంచి అనుమతి రాగానే పరిమిషన్లు అందజేస్తామని తెలిపారు.



# కాలాన్ని జయించే శక్తి విద్యార్థులే

- **మోమినాన్ పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అట్లూరి వెంకటరమణ ప్రసంగం**

**ఖమ్మంరూరల్, (నేటి ఫోకస్న్యూస్)-మార్చి 1:**

స్థానిక మోమినాన్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జానకకి అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల వ్యక్తిత్వ వికాస సదస్సులో అట్లూరి. వెంకటరమణ విద్యార్థులను తనదైన శైలిలో ఉత్సాహపూరిత ప్రసంగంతో ఉద్రూతలూగించారు. విద్యార్థులలోని అంతర్గత శక్తే నిరంతరం నడిపించే ఇంధనమని ఆ శక్తిని నమ్ముకున్న వారే విజేతలవుతారన్నారు. తల్లిదండ్రులు పిల్లలే శ్వాసగా జీవిస్తారని వారి ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత మీదేనని హితబోధ చేశారు. అనంత కాలచక్రంలో పుట్టుక అద్భుత వరమని ఈ నేలపై తమదైన సంతకం, ముద్ర వేసిన మహనీయుల జీవిత గాథలే ప్రేరణగా లక్ష్యాలను సాధించాలని కాలాన్ని జయించే శక్తి విద్యార్థులదేనని బలంగా సుస్పష్టంగా కాంతిని చూడగలగటమే చదువు యొక్క పరమార్ధమని జీవితంలో అలముకున్న చీకట్లను పారద్రోలే కాంతి పుంజం చదువు మాత్రమేనని ఉన్నత చదువుల వైపుగా ప్రయాణం సాగించి సమున్నత శిఖరాలకు చేరుకోవాలని వెన్నుతట్టారు. ఈ నేల స్వేచ్ఛకై ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర్య సమర యోధులు విడిచిన శ్వాసే నేడు మనం పీలుస్తున్న ప్రాణ వాయువని రోమాంచితమయ్యే విధంగా విద్యార్థులలో జాతీయపతాక విలువ, దేశ భక్తితో మెలగటం గురించి వివరించారు. ప్రపంచం విజయం కోసం వేయి కనులతో ఎదురు చూస్తోందని ఆ విజయాన్ని ఒడిసిపట్టే కాలం ఇప్పుడేనని కర్తవ్యాన్ని విశదీకరించారు. ఈ కార్యక్రమానికి షఫీ స్వాగతం పలుకగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి యం.జానకి, స్వరూపరాణి, రాధశ్రీలత, సువర్ణలక్ష్మి, నరేంద్ర చౌదరి, సురేష్, జానిమియా అట్లూరి వెంకటరమణను సన్మానించి విద్యార్థులు రచించిన "నాన్నకు ప్రేమతో" పుస్తకాన్ని అందించారు.



# హామీలతో కాదు.. సహాయంతో ఆదుకోండి

**జయశంకర్ భూపాలపల్లి, (నేటి ఫోకస్న్యూస్):**

అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన రైతు అరికాంతపు రాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోషన్ కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రాజు చిత్రపటానికి నివాళులర్పించారు. రైతు రాజు ఆత్మహత్య వెనుక వడ్డీల భారం, సాగునీటి కొరత, గిట్టుబాటు ధర లేకపోవడం ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రభుత్వం రైతులను విస్మరిస్తోందని విమర్శించారు. అనంతరం ఎస్సీ కాలనీలో మరొక బాధిత కుటుంబానికి నాగుర్ల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, సర్పంచులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించాలి

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 01**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించాలని ఉప్పరగూడెం ఇన్చార్జి ఓరుగంటి సతీష్ అన్నారు. పెద్దవంగర మండలం కేంద్రంలోని ఉప్పరగూడెం గ్రామంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాలనుసారం. సతీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విభేదాలు లేకుండా అందరు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు బానోత్ సీతారాములు గ్రామ పార్టీ అధ్యక్షులు దుంపల ఉప్పలయ్య, మండల సీనియర్ నాయకులు శ్యామ్, గ్రామ యువజన



అధ్యక్షులు ముస్కు శోభన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీరామ్ సాంబయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమా ఉప్పలయ్య, ముస్కు శశిరెడ్డి, దుంపల అశోక్,ముసుకు అశోక్, అని శెట్టి రమేష్, వేముల యాకన్నా, మల్లయ్య,పెద్ది ఉప్పలయ్య,పాశం శ్రీను, నారాయణ, దుంపల బాలరాములు రామానుజం, వేముల బిక్షం ,సాయి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు అవగాహన సదస్సు

## ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్ ఐపిఎస్ ఆదేశానుసారంగా.

**మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చ్ 01**

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆడిటోరియం మహబూబాబాద్ నందు గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్– మహబూబాబాద్ నిర్వహించినటువంటి నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టెన్సెస్ (ఎన్ డి పి సి) అవగాహన కార్యక్రమం నందు ఉమెన్ పి ఎస్ ఎస్ ఐ ఆనందం మరియు షీ టీం సిబ్బంది హాజరైనారు

ఈ అవగాహన కార్యక్రమం నందు ఉమెన్ పి ఎస్ %d% షీ టీం ఎస్ ఐ హెచ్.ఆనందం అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలోనార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టెన్సెస్ (ఎన్ డి పి సి యాక్ట్ ) గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ:– మాదకద్రవ్యాల నిరోధానికి ఈ ఎన్ డి పి ఎస్ చట్టం ను 1985 చట్టం చేశారని , 1986 నుండి అమల్లో ఉందని, గంజాయి సహ ఇతర మాదక ద్రవ్యాలైన నల్ల మందు, కొకైన్, హెరాయిన్, చరస్, మార్ఫిన్, ఎల్ ఎస్ డి వంటి నిషేధిత మాదకద్రవ్యాల ఉత్పత్తి, విక్రయం,కొనుగోలు,రవాణా,ఎగుమతి, దిగుమతి, ప్రేరేపించడం, కుట్ర చేయడం వంటివి నేరాలుగా పరిగణిస్తారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నేరం చేశాడని పోలీసులు ప్రాసిక్యూషన్ నిరూపించాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా ఎన్ డి పి ఎస్ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తే.. వారు తాము నేరం చేయలేదని నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ కేసుల్లో ఇరుక్కుంటే బెయిల్ రావడం చాలా కష్టమనే చెప్పాలి కొంతమంది తెలిసి కేసుల్లో ఇరుక్కుంటారు. మరికొందరు తెలియక చిక్కుల్లో పడుతున్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్




విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. రాష్ట్ర పోలీసు వ్యవస్థ స్పెషల్ కోర్సులను ఏర్పాటుచేసి ఇటువంటి మాదక ద్రవ్యాలు రవాణా వినియోగం సాగు మొదలగున వాటిపై ప్రత్యేక నిగా ఉంచుతుంది. ఈ కేసుల్లో ఉన్నవారికి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు అధికారులు. ఇటువంటి కేసుల్లో నిందితులకు 10 నుండి 20 సంవత్సరాల జైలు శిక్ష జరిమానా కూడా విధించడం జరుగుతుంది. ఈ గంజాయి మాదకద్రవ్యాల కేసుల్లో ఒక్కసారి అరెస్టు అయితే కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నిర్వహించే నేషనల్ ఇంటిగ్రేటెడ్ డేటాబేస్ ఆన్ అరెస్టేడ్ నార్కో- అ-పెండర్స్( నిధాన్) పోర్టల్ లో పేరు నమోదయిపోతుంది దాంతో వారికి పాస్పోర్ట్ జారీ చేయరు దాంతో విదేశీ యానం ఆశలకు నీళ్లోదులుకోవాల్సిందే. ఇలాంటి మాదకద్రవ్యాలు అలవాటు పడిన విద్యార్థులు యువకులు చదువులని వదిలేసి, సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారు. ఒకసారి దీనికి బానిసలు అయిన తర్వాత ఈ మాదక ద్రవ్యాలను సంపాదించడానికి ఎంతటి అకృత్యాలను చేయడానికి అయినా వెనకాడరు. కావున విద్యార్థులందరూ ఇటువంటి మాదకద్రవ్యాల సేవనం ఉచ్చులో పడకుండా తమ భవిష్యత్తును



సక్రమ మార్గంలో నడిపించే చదువు పైన దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు. గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను ఎవరైనా మీ పరిసర ప్రాంతాల్లో వినియోగించిన రవాణా చేసిన ఉత్పత్తి చేసిన ఇతరులను సేవించమని ప్రేరేపించిన కుట్ర అట్టి సమాచారాన్ని పోలీసులకి తెలపడం ద్వారా మాదక ద్రవ్యాల నిరోధాన్ని ఆపడంలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అవగాహన కార్యక్రమం నందు గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లీలాదేవి నర్సింగ్ కాలేజ్ అధ్యాపక బృందం, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు

## పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు

**నేటి ఫోకస్ న్యూస్ మార్చి 01**

మండలం లోని రంగాపురం క్రాస్ రోడ్ వద్ద తరుచు గా జరుగుతున్న ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేపించినట్టు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ కుమార్ తెలిపారు గతం లో పలుమార్లు ఈ ప్రాంతం లో ప్రమాదాలు జరిగాయి కాగా శనివారం సైతం రెండు ద్విచక్ర వాహనాలు డికొని ఓ వ్యక్తి ప్రమాదానికి గురికాగా సురేష్ కుమార్ స్పందించి సంబందిత అధికారులతో మాట్లాడి గంటల వ్యవది లొనే స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు

రంగాపురం క్రాస్ వద్ద గత కొద్దిరోజులుగా వరుసగా జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు సురేష్ కుమార్ తెలిపారు మండలం లోని పలు గ్రామాల్లో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పరిశీలన చేసి, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించి ఆయా రహదారుల పై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయనున్నామన్నారు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్స్ ఉపయోగపడుతాయాన్నారు ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలని అధికారులు సూచించారు. స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, మరికొన్ని ప్రమాదకరమైన చోట్ల కూడా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పరిశీలన చేసి, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించారు స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, మరికొన్ని ప్రమాదకరమైన చోట్ల కూడా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ..

**నేటి ఫోకస్ న్యూస్ మార్చి 01**



ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన ఏఎన్ఎం సురేఖ ఇటీవలే గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న. మాజీ జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి.తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి. కుటుంబానికి అండగా ఎల్లప్పుడు ఉంటామని. మాజీ జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి ,మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాకవత్ నరసింహ నాయక్, గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసచారి, మాజీ ఎంపిటిసిలు వెలిశాల స్వరూప, లావుడియా రామచందర్ నాయక్, సీనియర్ నాయకులు. లాకావత్ చందులాల్, పుర్రి స్వరూప, ఎలమ కొండ రవి ,సామ వెంకట్ రెడ్డి, కొండి రమేష్, ఎండి అజిత్, ఇరుప విజయ, ఉటుకూరు వెంకటరామయ్య, పసుల సమ్మయ్య ,బండి నాగేశ్వరరావు, చుంచు యాకుబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల హామీతో ప్రభుత్వం విఫలం

## -బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఆరు గ్యారెంటీల హామీలతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అన్నారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో అధికార ప్రతినిధి పెద్దిరాజు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేడు 721 కోట్ల నిధులతో వనపర్తిలో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు కేంద్రం వాటా ఉందని అన్నారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన బిజెపి నేడు దేశవ్యాప్తంగా 243 లోక్ సభ 97 రాజ్యసభ సభ్యులు 20 రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉండగా కేవలం కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకే పరిమితమైందని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశ ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని కోరుతుంటే చిన్నారెడ్డి బిజెపిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. శిలాఫలకాలు వేసినంత మాత్రాన అభివృద్ధి చేసినట్లు కాదని వెంటనే అభివృద్ధికి పూనుకోవాలని సూచించారు. వనపర్తి లో అసంపూర్తి రోడ్ల విస్తరణ పూర్తి చేయాలని డబల్ బెడ్ రూమ్ కాలనీలో కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ బండారు కుమారస్వామి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల కుటుంబాలను తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలి

## కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి... వేముల మారయ్య

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

SLBC టన్నెల్లో ప్రమాదాలకు గురైన కార్మికుల కుటుంబాలను తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని %దీ=ుఖ%రాష్ట్ర కార్మిక నాయకులు %ు=ూ% భవన్లో ప్రెస్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య మాట్లాడుతూ ప్రభుత్వం సేఫ్టీ ప్రేకాషన్స్ విధానాలను వాడని కారణం వల్లనే 8 మంది కార్మికుల ప్రమాదానికి కారకులైన కాంట్రాక్టర్ మరియు ప్రభుత్వం పై లేబర్ యాక్ట్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్య తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.తెలంగాణాలో సుమారు కోటి యాభై వేల కార్మికులు వున్న కార్మిక రంగానికి సంబంధిత కార్మిక శాఖ మంత్రి లేకపోవడం బాధాకరం ఇప్పటికైనా కార్మిక శాఖ మంత్రిని ఏర్పాటు చేసి కార్మికుల సమస్యల పరిష్కరించాలి లేనిపక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల వ్యతిరేకగా చరిత్రలో నిలిచిపోతాడు.

ఈ కార్యక్రమంలో %దీ=ఖ% రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, మినిమమ్ వెజ్ బోర్డు మాజీ ఛైర్మెన్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి విజయ్,హమాలీ శ్రీను, %దీ=ఖ% రాష్ట్ర నాయకులు మహేష్ దేశపాక్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద పడి 6 సంవత్సరాల బాలుడు మృతి



తిరుమలాయపాలెం, నేటి ఫోకస్ న్యూస్, మార్చ్ 1.

ప్రమాదవశాత్తు ఆరు సంవత్సరాల బాలుడు ట్రాక్టర్ పై ఆడుతుండగా వెనుక టైర్ల క్రింద పడి మృతి చెందిన ఘటన తిరుమలాయపాలెం మండలంలో చోటుచేసుకుంది. తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం..తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామానికి చెందిన నల్లగట్టు ఉపేందర్ కుమారుడు నల్లగట్టు రోహిత్ (6) సంవత్సరాలు, ట్రాక్టర్ మీద కూర్చొని ఆడుతున్న బాలుడు ఇంజన్ కు ఉన్న తాళం తిప్పడంతో సడన్ గా ట్రాక్టర్ స్టార్ట్ అయ్యి ముందుకు కదలడంతో భయంతో ట్రాక్టర్ మీద నుండి కిందకు దూకడంతో ట్రాక్టర్ వెనుక చక్రాల కింద పడి తలకు బలమైన గాయం కావడంతో తల్లిదండ్రులు వెంటనే చికిత్స నిమిత్తం తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. వైద్యులు పరీక్షించి బాలుడు మృతి చెందినాడు అని తెలిపారు. బాలుడి తండ్రి ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు దర్యాప్తు ప్రారంభించారు.

# నవోదయ వృద్ధాశ్రమంలో సుదీప్ జాదవ్ జన్మదిన వేడుకలు

ఫోకస్ న్యూస్ ( షాద్నగర్) మార్చ్ 1

28వ వార్డు గాంధీనగర్ కాలనీ రిటైర్డ్ హెడ్మాస్టర్ విఠల్ రావు సుమన్ దంపతుల ప్రథమ పుత్రుడు సుదీప్ జాదవ్ పుట్టినరోజు సందర్భంగా షాద్నగర్ లోని అయ్యప్ప కాలనీలో గల నవోదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది. సుదీప్ జాదవ్ మాట్లాడుతూ ఈ అనాధ ఆశ్రమంలో వృద్ధుల మధ్య నా యొక్క పుట్టినరోజు జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమంలో



చైర్మన్ జి రంగారెడ్డి, మలగారి సత్యనారాయణ, జహీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# బిసి మహిళ జిల్లా కన్వీనరుగా స్వప్న యాదవ్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

బిసి పొలిటికల్ జెఎసి మహిళా విభాగం వనపర్తి జిల్లా కన్వీనరుగా మదనపూర్ మండలం గోపన్ పేట గ్రామానికి చెందిన స్వప్న యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని నిర్వహించిన బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా సమావేశంలో ఆమెకు నియామక పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలు వేసి, మహిళలను చైతన్యం చేసి బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలని సూచించారు.

నాపై నమ్మకముంచి జిల్లా బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు పాల్గొన్నారు.

# శేఖరాచారికి ఘన సన్మానం

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



మండల పరిధిలోని వెల్టూర్ జెడ్పి హైస్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి శనివారం పదవి విరమణ పొందిన శేఖరా చారి కి ఘన సన్మానం లభించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంది విష్ణు అధ్యక్షతన పాఠశాల ఆవరణలో సహచర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు శేఖరా చారి దంపతులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటనారాయణ, రమేష్, శ్రీనివాస్, దేవేంద్రం, మునీరుద్దీన్, మల్లయ్య, రవికుమార్, గోపాల్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితుడికి మాజీ మంత్రి పరామర్శ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ఖిల్లా గణపురం మండలం మామిడి మాడకు చెం దిన బిఆర్ఎస్ కార్యకర్త అనారోగ్యంతో బాధ పడుతూ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. శనివారం హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా డిశ్చార్జ్ చేయాలని సూచించారు.